ChimataMusic.com

# పిలిచిన మురళికి వలచిన మువ్వకి..

**చిత్రం: ఆనంద భైరవి (1984)**

**పాడినవారు: S P బాలు, S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

పిలిచిన మురళికి, వలచిన మువ్వకి, ఎదలో ఒకటే రాగం..

అది ఆనంద భైరవి రాగం!!

మురిసిన మురళికి, మెరిసిన మువ్వకి, ఎదలో ప్రేమ పరాగం..

మది ఆనంద భైరవి రాగం!!

**చరణం 1:**

కులికే మువ్వల అలికిడి వింటే కళలే నిద్దుర లేచే..

కులికే మువ్వల అలికిడి వింటే కళలే నిద్దుర లేచే..

మనసే మురళి ఆలాపనలో మధురానగరిగ తోచే..

యమున నదిలా పొంగినది..

స్వరమే వరమై.. సంగమమై!!

మురిసిన మురళికి, మెరిసిన మువ్వకి, ఎదలో ప్రేమ పరాగం..

మది ఆనంద భైరవి రాగం!!

పిలిచిన మురళికి, వలచిన మువ్వకి, ఎదలో ఒకటే రాగం..

అది ఆనంద భైరవి రాగం!!

## చరణం 2:

ఎవరీ గోపిక పదలయ వింటే ఎదలో అందియ మోగే..

పదమే పదమై మదిలో ఉంటే ప్రణయాలాపన సాగే..

హృదయం లయమై పోయినది..

లయలే ప్రియమై.. జీవితమై!!

మురిసిన మురళికి, మెరిసిన మువ్వకి, ఎదలో ప్రేమ పరాగం..

మది ఆనంద భైరవి రాగం!!

పిలిచిన మురళికి, వలచిన మువ్వకి, ఎదలో ఒకటే రాగం..

అది ఆనంద భైరవి రాగం!!